## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ అనీమిరెడ్డి.



రాయపర్తి మండలం ఆగస్టు 2 ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ బి.సి సెల్ అధ్యక్షులు చేవ్వ కాశినాథం బావ నర్సిహములు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగాశుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ చిన్నల లక్ష్మి నారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, మండల పార్టీ నాయకులు చందు రామ్, చిన్నల రఘు, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో మారనున్న మాదిగల బ్రతుకులు

వెంకటాపురం జులై 02 ప్రజా స్వేచ్ఛ

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు తోకల.అంజి ఆధ్వర్యంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి.రవి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.జాతి ప్రయోజనాల కోసం న్యాయమైన పోరాటంలో అశువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ వందనాలు తెలిపారు.ఈ సందర్భంగా మాదిగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ..30 ఏడ్ల మాదిగల సుదీర్ఘ న్యాయ పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీం కోర్ట్) తీర్పుతో మాదిగల చీకటి బ్రతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరించనున్నాయని అన్నారు.ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించాలని మొదలుపెట్టిన పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో విజయతీరాలకు చేరిందని అన్నారు.మాదిగ జేఏసీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు.సుప్రీంకోర్టు రాష్ట్ర



ప్రభుత్వాలకు ఎస్సీల రిజర్వేషన్లను వర్గీకరించుకునే అధికారం ఉందని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణలో మాదిగలకు12 శాతం రిజర్వేషన్ కావాలని డాక్టర్ పిడమర్తి.రవి నాయకత్వంలో మాదిగ యువత దశాబ్ద కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఎస్సీలలో జనాభా దామాషా ప్రకారం ఎవరి కులం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా దక్కాలని, ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు12 శాతం రిజర్వేషన్ సాధించే వరకు మాదిగ జేఏసీ ఉద్యమం కొనసాగిస్తుందని తెలిపారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు ముందుంటామని, ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించే బాధ్యతను దేశంలో అందరికంటే ముందు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని అసెంబ్లీలో ప్రకటించడం పట్ల జేఏసీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగలకు12 శాతం రిజర్వేషన్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు చెన్నం.గౌతమ్, చెన్నం.రమేష్, పేట.రమేష్,కోగిల .ప్రవీణ్,కోగి. సమ్మయ్య,వేల్పుల. శివాజీ, తోకల. నవీన్,కోగిల. నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పవిత్ర మాసం – ఆగస్టు

ప్రొ.జయశంకర్ జయంతి:ఆగస్టు 6.
– మండల్ డే.ఆగస్టు 7,
–జాతీయ చేనేత దినోత్సవం:ఆగస్టు7 ,
–కరుణానిధి వర్ధంతి:ఆగస్టు 7
–పూలన్ దేవి జయంతి ఆగస్టు10 ,
–పుంజాల శివశంకర్ జయంతి:ఆగస్టు 10 ,
–మిద్దె రాములు జయంతి:ఆగస్టు 10
,బలరామాచార్యులు విశ్వకర్మ జయంతి:ఆగస్టు 11
–సర్దార్ గౌతు లచ్చన్న జయంతి:ఆగస్టు 16
–,సర్దార్ పాపన్న జయంతి ఆగస్టు18 ,
–కొర్వి క్రిష్ణ ముదిరాజ్ జయంతి:ఆగస్టు 18.
బీపి మండల్ జయంతి:ఆగస్టు 25. ,జాతీయ ప్రేమికుల దినోత్సవం:ఆగస్టు 29.

ఎల్ బీ నగర్ ప్రజా స్వేచ్ఛ

ప్రియమైన బీసీ సోదరసోదరీమణులారా !



పరాయి కులాల నాయకత్వం , పరాయి వర్గాల భావజాలం వదిలి వేద్దాం. మన బీసీ కులాల వారి నాయకత్వముని మన భుజాలపై మోసి మన భావజాలమును మనమే ముందుకు తీసుకెల్దాము. ముఖ్యంగా ఆగస్టు మాసములో అనేక మంది మన బీసీ మహనీయులు జన్మించటం కాకుండా ఈ నెలలో బీసీల జీవితాల్లో అనేకమైన మార్పులు తీసుకొచ్చిన సంఘటనలు జరిగినాయి. కాబట్టి ఈ మాసముని మన బీసీల పవిత్ర మాసముగా పాటిద్దాం. ఆగస్టు 6న తన జీవితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన బీసీ మహనీయులు , తెలంగాణ జాతిపిత , విశ్వకర్మ ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి ని ఘనంగా జరుపుకుందాము. రెండవ బీసీ కమీషన్ చైర్మన్, జాతీ'య బీసీల మహనీయుడు బీ.పీ. మండల్ బీసీల కోసం చేసిన 40 సిఫార్సులల్లో ఒకటైన " జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 27% రిజర్వేషన్లు అమలు " ప్రకటన 1990 ఆగష్ట్ 7 (మండల్ డే ) రోజు ఈ దేశ ప్రధాని స్థాయిలో చేసిన సోషల్ జస్టిస్ చాంపియన్ వి.పి . సింగ్ ను బీ.పీ. మండల్ తో సహా స్మరించుకుందాము. మండల్ కమిషన్ అమలు చేస్తామని అప్పటి నేషనల్ ఫ్రంట్ 1989 లో తన మెనిఫెస్టోలో చేర్చింది. మండల్ కమిషన్ అమలు చేయాలని జనతాదళ్ పార్టీ ఎంపీలు ఇతర ఎంపీలతో కలిసి ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. అప్పటి 144 జనతాదళ్ ఎంపీ లలో 81 బీసీలు ఉండడం వల్లే మన మాట నెగ్గింది. కాన్షీరామ్ నాయకత్వం లో బీఎస్పీ పార్టీ " మండల్ అమలు కరో ..., యా కుర్చీ ఖాళీ కరో ..! " అంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసింది. పెరియార్ ఉద్యమ వారసుడు ద్రావిడ కజగం నేత వీరమణి మండల్ కమిషన్ అమలు చేయాలని దాదాపు వంద సెమినార్ లు దేశం ఆంతటా నిర్వహించిండు. వీపీ సింగ్ ప్రకటన తో కాంగ్రెస్ పార్టీ అధినేత రాజీవ్ గాంధీ భారతీయ జనతా పార్టీ అధినేత ఎల్ కే. అధ్వానీ, మరియు సీపీఐ , సీపీఎం పార్టీలు మరియు వాటి అనుబంధ విద్యార్థి సంఘాలతో సహా మన బీసీ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించినయి. ఎల్. కే. అధ్వానీ బీసీల రిజర్వేషన్లు తప్పు దారి పట్టించేందుకు లిమండల్ సిఫార్సులని కప్పిపుచ్చేందుకు రామ మందిరం నిర్మాణం పేరిట ' కమండల్ యాత్ర " చేపట్టిండు.ప్రతి పదేండ్లకోసారి జరిగే జనాభా లెక్కల సధర్భంలో బీసీల జనాభా లెక్కల గణన చేయకుండా తప్పుదారి పట్టించేందుకు జరిగే కుట్ర ఇది. పులులకు, కుక్కలకు, నక్కలకు లెక్క ఉన్న ఈ దేశంలో కేవలం బీసీల జనాభా లెక్కలు చేయకపోవడంలో కుట్ర ఏమిటో మనం గ్రహించాలి. ఎన్ని ఇబ్బందులు ఉన్న గానీ అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వమునకు మద్దతునిస్తున్న బీజేపీ పార్టి తన మద్దతు ఉపసంహరించుకుంటదని తెలిసినా గానీ అప్పటి ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ బీసీల రిజర్వేషనుల అమలు కోసం తన ప్రధానమంత్రి పీఠాన్ని తృణపాయంగా వదిలేసిండు. అటు తర్వాత వివిధ కోర్ట్ కేసుల అనంతరం 1993 నుండి ఈ దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 43 ఏండ్లకి మాత్రమే బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మరియు 58 తర్వాత 2008 నుండి మాత్రమే కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో బీసీలకు 27% రిజర్వేషన్లు అమలవుతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా ఈ మాత్రం కూడా అమలు కాకుండా కుట్రలు జరుగుతున్నాయి. ఈ సంఘటనలన్నింటిని తలచుకుంటూ, వీళ్ళందరినీ స్మరిస్తూ వీ.పీ. సింగ్ కి కృతజ్ఞత పూర్వక సభని ఆగష్ట్ 7 "మండల్ డే " రోజున ఘనంగా నిర్వహిద్దాం. మిగతా 39 సిఫార్సుల సాధనకి సంకల్ప ధీక్ష తీసుకుందాము. ఓ వైపు మండల్ కమీషన్ సిఫార్స్ లని అమలుపరిచే పరిస్థితే వస్తే బీసీలు ఎక్కడ సమాజంలో ఉన్నత స్థాయిలోకి వస్తారోననే కుట్రతో ఆ మరు ఏడాది 1991 నుండే ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్ )కి మన దేశంలోకి పెద్ద ఎత్తున తలుపు తీసి బీసీల వృత్తులని , ఉపాధిని మింగేసి బీసీల బ్రతుకులని బిచ్చగాళ్ళని చేసిన కుట్రకి ధిక్కారంగా ఉత్పత్తి కులాలైన బీసీల "స్వదేశీ ఉత్పత్తి , స్వదేశీ ఉద్యమ " నినాధంతో " అదే ఆగష్ట్ 7 న "జాతీయ చేనేత దినోత్సవం "ని ఘనంగా నిర్వహించుకుందాం. దేవుడు లేడు అని చరిత్ర సృష్టించిన పెరియార్ రామసామి అనుచరుడు చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక ఒక శూద్రుడు ( %దీజ% – మంగలి ) భారత దేశ చరిత్ర లోనే 13 సార్లు ప్రజా ప్రతినిధిగా ఎన్నికై , జాతీయ భాష గా హిందీ వ్యతిరేక ఉద్యమం లో , దేవుడి వ్యతిరేక ఉద్యమం లో కీలక పాత్ర పోషించి ద్రావిడ నాడు లో ఒక భాగం తమిళనాడు కి 5 సార్లు ముఖ్యమంత్రి అయి చరిత్ర కి ఎక్కిన మహానుభావుడు డా.. కలైనార్ ముత్తువేల్ కరుణానిధి మహా పరి నిర్వాణం చెందిన రోజు ఆగష్ట్ 7 న ఘన నివాళులర్పిద్ధాం. అగ్ర కులాల అరాచకాలపై అగ్గిపిడుగైన బెస్త (గంగపుత్ర) కులానికి చెందిన బిడ్డ, అణగారిన కులాలపోరాటపటిమకు చిరునామగా నిలిచిన పూలన్ దేవి జయంతి ఈ ఆగష్ట్ 10 తారీఖున ఆమెకు ఘనంగా నివాళులు అర్పిద్దాం..., ఆమె పోరాట బాటను కొనసాగిద్దాం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ప్రతిపాధన బాల్య దశలో ఉన్నప్పుడు బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేయాలని ఇక్కడ అగ్ర కులాలు కోర్ట్ కు వెలితే , 120 రిట్ పిటీషన్లు సుప్రీం కోర్టులో ఫైల్ చేస్తే తొమ్మిది నెలలు డిల్లీలో ఉండి తన స్వంత ఖర్చులతోటి సుప్రీంకోర్టులో వాదించి బీసీ రిజర్వేషన్లు గెలిపించిన, భారత న్యాయ వ్యవస్థలో మోనోఫలీని దెబ్బకొట్టిన భారత సామాజిక న్యాయ శిఖరం , మాజీ కేంద్ర మంత్రి , మాజీ గవర్నర్ , మున్నూరుకాపు ముద్దుబిడ్డ స్వర్గీయ జస్టీస్ పుంజాల శివశంకర్ గారి జయంతిని ఆగస్టు10 న " బీసీల సామాజిక న్యాయ దీక్ష" దినంగా ఘనంగా నిర్వహిద్ధాము. అదే రోజు తెలంగాణ సాంస్కృతిక యోధుడు, ఒగ్గుకథని ప్రపంచ వేధికపై నిలిపిన మిద్దె రాములు గౌడ్ గారిని ఆయన జయంతి సందర్భంగా లిఆగష్ట్ 10న స్మరిద్దాం. అసలైన శ్రామిక జన సాంస్కృతిక వారసత్వం బీసీలదేనని చాటుదాము. కవి , చిత్రకారుడు మరియు శిల్పకారుడు , " రాజశ్రీ గ్రంధమాల" స్థాపకుడు మాదిపడగ బలరామాచార్యులు విశ్వకర్మ గారి జయంతిని ఆగష్ట్ 11 న జరుపుకుందాం. ఆగష్ట్ 16 న స్వతంత్ర సమర యోధుడు , సామాజికోద్యమ నాయకుడు, వెనుకబడిన కులాల హక్కుల నినాధం, లిసర్ధార్ గౌతు లచ్చన్న గారి జయంతిని "బీసీల పోరాట దినం" గా నిర్వహిద్దాం. తెలంగాణ బహుజన ప్రజారాజ్య నిర్మాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఆగస్టు 18న సగర్వంగా నిర్వహిద్దాము. ఆ దినాన్ని లి" బీసీ రాజ్యాధికార కాంక్షదినం " గా జరుపుకుందాము. అదే రోజు ఆగష్ట్ 18న, బహుముఖ ప్రజ్ఞాశాలి, హైదరాబాద్ మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళీనర్పిద్దాము. యావత్ భారతజాతి గర్వించదగ్గ బీసీ మహనీయులు బీపి మండల్ యాదవ్ గారు తన రిపోర్ట్ ఇచ్చేంత వరకు ఈ దేశములో బీసీలకు రాజ్యాంగంలో సరైన చట్టబద్ధమైన హక్కులు లభించలేదు. బీసీలకేం చేయాలో ప్రభుత్వపరంగా ప్రణాళికలు లేవు. నీతికి ,నిజాయితీకి చిరునామా , శాస్త్రీయతకు , సమగ్రతకి పెట్టింది పేరు బీపి మండల్ గారి జయంతి సందర్భంగా ఈ నెల ఆగష్ట్ 25 ని " బీసీల పండుగ దినం" గా జరుపుకుందాము. మన బీసీ జాతి తల్లితండ్రులు మహాత్మా జ్యోతిబాపూలె సావిత్రిబాయి పూలేల పనితనాన్ని , త్యాగాన్ని, వారి చక్కని బార్య భర్తల అన్యోన్యతని స్మరిస్తూ..., అమ్మ సావిత్రిబాయి పూలే, మన తండ్రి మహాత్మా జ్యోతిబాపూలే కి తమ మధ్య ఉన్న ప్రేమ అన్యోన్యతతో పాటు దంపతులంటే సామాజిక భాద్యత కూడా ముఖ్యమని లేఖ రాసిన ఆగష్ట్ 29 ని " జాతీయ ప్రేమికుల దినోత్సవం" గా జరుపుకుందాం. అదే రోజు మన మహనీయులని స్మరించుకుంటూ బీసీల పవిత్ర మాస ముగింపు ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం. మన మహనీయుల స్మరణ సాక్షిగా మన అస్థిత్వం , మన ఆత్మగౌరవం , మన సంస్కృతిని చాటుకుందాము. మన చైతన్యమే మన రాజ్యాధికార సోపాన దిశగా అడుగులేద్దాం. ఈ ఆగస్టు నెలని మన బీసీల పవిత్ర మాసముగా పాటిద్దాం.

–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి బీసీ రాష్ట్ర నాయకుడు,, కాంగ్రెస్ నాయకుడు

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించటమే ధ్యేయం

– మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్



మరిపెడ ఆగస్టు02 ప్రజా స్వేచ్ఛ

మరిపెడ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల మౌలిక వసతులు కల్పించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండటానికి సిద్ధమని మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ అన్నారు. శుక్రవారం జడ్పీ నిధులు రూ. మూడు లక్షలతో తానంచర్ల శివారులోని ప్రముఖ గంగమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి తేజావత్ శారద మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ జాతర జరుగుతుందని, ఆ సమయంలో తెలంగాణ నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని అన్నారు. భక్తులకు సౌకర్యార్థము అదే విధంగా ఈ ప్రాంతంలో కుల దైవంగా భావించే ప్రజల కోసం రూ. 3లక్షలతో సోలార్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అందువలన అందుబాటులో ఉంటూ సేవ చేయటమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు తేజావత్ రవీందర్, దిగజర్ల ముఖేష్, ఆలయ పూజారి లింగన్న, బాలాజీ, తదితరులున్నారు.

## సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సిఎం మంత్రులకు పాలాభిషేకం



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రజా స్వేచ్ఛ

ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా ప్రభుత్వ రథసారధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ములుగు జిల్లా మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేయడం జరిగింది.గత పాలకులు ప్రకటనలకే పరిమితమై కళాకారులకు ఇవ్వవలసిన పిఆర్సీ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,ప్రజా ప్రభుత్వంలో నేడు ముఖ్య మంత్రి కళాకారులకు 30 శాతం పిఆర్సీని ఇచ్చి కళాకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కళాకారులంతా మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు బాదం ప్రవీణ్, ములుగు మండల యూత్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

